హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు ఉదారత

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్ద మెలియాపుట్టుగ గ్రామానికి చెందిన జన్ని గోపాల్ (40) కవిటి చింతామణి ఆలయంలో మరియు జల్లుపుట్టుగ నోర్ణమ్మ తల్లి ఆలయంలో అర్చకత్వం చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో అకాల మరణం ఆ కుటుంబానికి శాపంగా మారింది. విషయాన్ని తెలుసుకున్న హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు తక్షణ సహాయంగా రూ.12,500 వేలు అందజేశారు. మరిన్ని సేవా సంస్థలు, గ్రామస్తులు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి ఆర్థిక చేయుతను అందిస్తారని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సంపాదిత శెలవుల నగదు ఖాతాలలో జమయ్యేదెప్పుడు

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర - లావేరు : 2022 సంవత్సరం నుంచి నేటి వరకు మూడేళ్ల గడిచినా ఇప్పటి వరకూ సంపాదిత సెలవుల (ఈ ఎల్) నగదు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఖాతాలో జమ కాలేదని అవి ఇప్పటికీ గ్రీన్ ఛానల్లోనే ఫండ్ క్లియరెన్స్ కోసం వేచి చూస్తున్నాయని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సర్వీస్ పుస్తకంలో తగ్గించబడి వాటి మొత్తానికి ఆదాయ పన్ను కూడా కట్టారని అయినా ఇప్పటికీ మూడేళ్లు గడిచినా వాటికి మోక్షం కలగలేదని విమర్శించారు. మండలంలోని మురపాక, వెంకయ్య పేట, అదపాక,పెద్ద కొత్తపల్లి, కొత్త కుంకం, కేశవరాయునిపాలెం, కొత్తూరు పేట, హనుమంతుపురం పాఠశాలలను గురువారం సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మురపాక నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంపాదిత శెలవుల నగదు జమచేయదానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వానికి మూడేళ్ల కాలం సరిపోవడం లేదని ఎక్కడైనా బిల్లులు పెండింగ్ ఉంటే రెండు, మూడు నెలలు ఉండవచ్చు కానీ ఇలా సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంచడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ సంపాది సెలవులు నగదును ఉద్యోగులు ఖాతాల్లో జమ చేసి వాటికి ముగింపు పలకాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15నెలలుగా ప్రభుత్వం నుండి తీపి కబురు రాబోతోందా అని ఎదురుచూసే ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి దసరా మందు పెండింగ్ డిఎలు చెల్లించి తీపి కబురు అందించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షాన రానున్న నాలుగేళ్ల తర్వాత ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, మండల నాయకులు కె. శ్రీనివాసరావు,జి. శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలోని గురువారం క్రీడా సామాఖ్య, (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలు డివిజన్ స్థాయి ఎంపికలు మూడు కేంద్రాలలో నిర్వహించారు. ఈ డివిజన్ స్థాయి ఎంపికలలో 69 పాఠశాలల నుండి సుమారుగా 580 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు రెండు పాఠశాలలలో వివిధ క్రీడా ఎంపికలు చేసినట్లు తెలిపారు. బాలికలు వాలీబాల్, చెస్ ఎంజెపి స్కూల్లో, బాలురు వాలీబాల్, చెస్ గిరిజన ఆశ్రమ జిటిడబ్ల్యూఏహెచ్ఎస్ పాఠశాలలో, బ్యాట్మింటన్ ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో మూడు కేంద్రాలలో క్రీడాకారులకు ఈ ఎంపికలను నిర్వహించారు. రెండు కేంద్రాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, నందేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడాకారులు హెూరాహెూరేగా పోటీ పడి డివిజన్ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఎంపిక అవ్వాలని కోరారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయిలో ఉత్సాహంగా పాల్గొని డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల రాష్ట్ర బాధితులు వై శేఖర్ బాబు, డివిజనల్ ఇన్చార్జ్ బాడాన నారాయణరావు, జోన్ అధ్యక్షులు ఎస్ కృష్ణారావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ జనార్ధన రావు, పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ కృష్ణ, జిటిడబ్ల్యూఎహెచ్ఎస్ పిఈటి డివి రమణయ్య, ఎంజెపి పిఈటి జి.హేమలత రెడ్డి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి రూ. 2.48 లక్షలు వితరణ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్ద కపాసుకుద్ది గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కర్రి మోఘనాధం జులై నెలలో రోడ్డు ప్రమాదంలో వెన్నుముకకు తీవ్ర గాయాలైనవి. ఆపరేషన్కు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో దాతల సహకారం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే విషయం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన అండమాన్లో నివాసం ఉంటున్న మత్స్యకారులు గురువారం రూ.2.48 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాధికారి బడే రామారావు, సొసైటీ ప్రెసిడెంటు బడే తాతారావు, పాండవ తారకేశ్వరరావు, దేవరాజు, త్రినాద్, డిల్లేష్, చిన్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగాలపాడులో స్వస్తినారీ స్వశక్తి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం లింగాల పాడు గ్రామంలో గురువారం జలుమూరు ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ ఎం.సంధ్యారాణి ఆధ్వర్యంలో స్వస్తినారి శాశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. మహిళలు మరియు కిషోర్ బాలికలు స్క్రీనింగ్ మరియు రక్త పోటు మధుమేహం వంటి వ్యాధుల గురించి ఆమె వివరించారు. మరియు ఎంఎల్హెచ్ పీలో మరియు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పాతపట్నం బీజేపీ కార్యాలయంలో మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : గురువారం సేవా పక్షోత్సవాలులో భాగంగా భారతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా పాతపట్నం బీజేపీ మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు అధ్యక్షతన పాతపట్నం బీజేపీ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై కేక్ను కట్ చేసి నాయకులకు బీజేపీ కార్యకర్తలకు మిఠాయి పంపిణి చేశారు పాతపట్నం లోని ఏరియా ఆసుపత్రి లోని రోగులకు పండ్లు రొట్టెలు మిఠాయిని పంపిణి చేశారు. పాతపట్నంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా పూజలు చేస్తున్న విశ్వ కర్మ దేవుని దగ్గరకు వెళ్లి, దర్శనం చేసుకుని కాసేపువిశ్వ కర్మ భక్తులతో మాట్లాడరు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు జిల్లా కార్యదర్శి పనుకు సూర్యనారాయణ, హిర మండలం మండల అధ్యక్షులు రెల్ల ఢిల్లీశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన అప్పారావు, ఎంఈఓ శ్రీధర్ పైల భాస్కరరావు, కృష్ణారావు, చంద్రయ్య, శిష్టు తులసినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగవంతంగా రోడ్డు పనులు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం మెట్టూరు పంచాయితీ భవానీపేట నుంచి వంకులూరు, బద్రివానిపేట నుంచి వంకులూరు తారు రోడ్ల పనులు వేగవంతం జరుగుతున్నట్లు జె.ఇ నాగభూషణ అన్నారు. 2 కోట్ల 40 లక్షల రూపాయల ఎన్ఆర్జిఎస్ నిధులతో జరుగుతున్న రోడ్డు పనులను ఆయన గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు, ఎంపిటిసి కె.సురేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

- మౌలిక వసతులు, బీటీ రోడ్ల కనెక్టివిటీకి రూ.10 కోట్లకు ప్రతిపాదనలు

- తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ.1.5 కోట్లు

- మున్సిపల్ మంత్రికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ సమావేశం విరామం సమయంలో ఆయన ఛాంబర్లో ఎమ్మెల్యే శిరీష భేటీ అయ్యారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేందుకు, నెహ్రూ పార్క్ బ్యూటిఫికేషన్, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, బీటీ రోడ్లకు కనెక్టివిటీ తదితర అంశాలను మంత్రి నారాయణ వద్ద ప్రస్తావించారు. ఇందుకుగాను రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలను వినతి రూపంలో ఆయనకు అందజేశారు. అలాగే పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఉద్దానం రక్షిత మంచినీటి పథకం నుంచి 5 ఎమ్మెల్డీ వాటర్ను మున్సిపల్ ప్రజలకు కేటాయించారని, అయితే ప్రస్తుతమున్న పైప్ లైన్ల సాయంతో 1.5 ఎమ్మెల్డీ వాటర్ మాత్రమే తీసుకోగలుగుతున్నామని, ఈ నేపథ్యంలో పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడంలేదని ఇక్కడి ప్రజల కష్టాలను ఆయనకు వివరించారు. ఇందుకుగాను సూది కొండ తదితర ప్రాంతాల్లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను, పైపు లైన్లను అమృత్ 2.0 నిధులు ద్వారా నిర్మించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ శాఖ అధికారులు రూ. 1.5 కోట్లతో అంచనాలు తయారు చేశారని, ఆ ప్రతిపాదనను మంత్రి నారాయణకు అందజేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రిని అభ్యర్థించారు. అయితే ఈ అంశంపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని శిరీష తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రం ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. గురువారం కాశీబుగ్గ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పలాస మండల పంచాయతీ సెక్రెటరీలు మరియు డిజిటల్ అసిస్టెంట్స్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు పలాస బోనెల గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పిఆర్సి కమిషన్ వేయాలని, బకాయి ఉన్న డిఏలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావలసిన సరెండర్ లీవ్ బకాయిలు ఇవ్వాలని కోరారు. పించన్ దారులకు చెల్లించవలసిన క్వాంటం పెన్షన్ ను మరియు హెల్త్ కార్డు నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎండిఓ మెట్ట వైకుంఠ రావు ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి బి.ఉపేందర్ రావ్, ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు ఎల్ శ్రీనివాసరావు అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, పంచాయితీ సెక్రెటరీలు సుధాకర్, సద్గుణరావు, తఖగేశ్వరరావు, మీనా కుమారి, శ్రీదేవి, ఆశ, రవి రాజకుమార్ డిజిటల్ అసిస్టెంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పలాస మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, సత్యం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాలను కలిసి సభ్యత్వ నమోదును మరియు ఎన్జీవో సమాచారాన్ని నమోదు చేయడం జరిగిందని గోపాల్ తెలిపారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం : కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ జంట పట్టణాలను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పలాస జిడిపిక్క బొమ్మ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మరియు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా సింగిల్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ లేని సమాజానికి నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్లాస్టిక్ వాడకంపై పూర్తిగా నిషేధం అమల్లో ఉందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మరియు ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని పలాస-కాశీబుగ్గ లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రెటరీలు, శానిటేషన్ సూపర్ వైజర్లు, పారిశుధ్య కార్మికులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శాసన సభలో వంశధార ప్రాజెక్ట్పై గళం విప్పిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు : శ్రీకాకుళం జిల్లాకు ఆయువు పట్టాయిన వంశధార సాగునిటీ ప్రాజెక్ట్ నుండి చివరి ఆయుకట్టు బూములు వరకు నీరు అందివ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందా రావు శాసనసభలో కోరారు. సభలో తొలి రోజున ఎమ్మెల్యే మామిడికి మాట్లాడే అవకాశం వచ్చింది 2014..2019 మధ్య అప్పటి మన ప్రభుత్వం గొట్టా బేరేజ్ దిగువ ఎప్రోన్స్కు 12 కోట్లు రూపాయలు నిధులు ఖర్చు చేస్తే ఆ తరువాత వచ్చి న ప్రభుత్వం ఐదేళ్ల ల్లో ఒక్క పైస కుడా ఖర్చు చెయ్యలేదు అని ఏ మ్మెల్యే మామిడి అన్నారు కాలువాలు ఆదునికరణ చేపట్టాలి పేరుకు పోయిన పూడికలు తీయాలి జిల్లాలో 2 లక్షల ఎకరాలుపైగా భూములకు సాగు నీరు అందించే వంశధార ప్రాజెక్ట్ వట్ల ప్రత్యేక శ్రేర్థ కనబర్చాలని సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే మామిడి సభ ద్వారా కోరారు.

దళిత వర్గాల సమస్యలను పరిష్కరించండి

ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాళ్ల గణపతిరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి: సెప్టెంబర్ 18 (విశాలాంధ్ర). దళిత సామాజిక వర్గానికి చెందిన సమస్యలను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని కోటబొమ్మాళి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాళ్ల గణపతి రావు అన్నారు. గురువారం శ్రీకాకుళంలో నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.జె.సుధాకర్బాబును సాధారణంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ సామాజిక వర్గంలో ఎటువంటి మార్పులు రావడం లేదని, కావాలనే అనగారుస్తున్నారని, ఇక సంఘాల పోరాటాలతోనే ఈ సామాజిక వర్గానికి న్యాయం జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎస్సీ కల్చరల్ విభాగ అధ్యక్షుడు పొన్నాడ మురళీమోహన్, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కురుడు సర్పంచ్ కోతి చెన్నారావు, ఎం.పీ.టీ.సీ చుక్క లోకేష్, పంకు రాము, బోనెల ఎల్లయ్య, దండాసి సింహాచలం, మహేష్ తదితరులు ఉన్నారు. అంతకుముందు సుధాకర్ బాబును, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తిని ఘనస్వాగతం పలికి, దృశ్యాలు కప్పి ఘనంగా సత్కరించారు.

కొనసాగుతున్న హిందీభాష పక్షోత్సవాలు

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం శ్రీరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాష పక్షోత్సవాలు కొనసా గుతున్నాయి. 5వ రోజు గురువారం హెచ్ఎం పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, సులేఖన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. హిందీ భాష ప్రచారకులు నిరంజన్ ఖడంగా, వెంకటరావు ఈ కార్యక్రమానికి హాజరై విద్యా ర్థులకు రాజభాషపై మరింత అవగాహన కల్పించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయం సందర్శన

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిజిఎస్ శంకర్రావు సందర్శించారు. ముందుగా గ్రంథాలయంలో ఉన్న రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న రిజిస్టర్లు, పుస్తకాలు విధానం సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీల నుండి చెస్ బకాయిలు చెల్లించేందుకు కార్యదర్శులు సహకరించాలని, నిధులు లేని కారణంగా గ్రంథాలయాలను సమస్యలు పరిష్కరించుకోవడంలేదని గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

పెద్ద కోరాడ జంక్షన్లో భారీ అన్నసంతర్పణ

విశాలాంధ్ర - హిరమండలం : వినాయక చవితిని పురస్కరించుకొని హిరమండలం మేజర్ పంచా యతీలోని పెద్ద కోరాడ వీధి జంక్షన్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద వీధి పురజనులు కమిటీ సభ్యులుగురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకు భారీ అన్న దాన కార్యక్రమం ను నిర్వహించారు సుమారుగా 4800 మంది భక్తులు ఈ అన్నదాన ప్రసాదంను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్న దానం స్వీకరించిన భక్తులు జై జై ఘనేశా జై కొడతాఈ ఘనేశా అంటూ విరాళం కూడా తోచింది ఇవ్వ సాగారు. ఎవరు ఇబ్బంది పడకుండా స్వేచ్ఛగా అన్న దానంను ప్రయాణాలు చేస్తున్న భక్తులు కూడా వాహనాలు పక్కకు నిలు పుదల చేసి ఈ అన్న దానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిర మండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా,, పోతు రాజు శ్రీధర్, పుల్లా జగదీశ్, పంచాయతీ వార్డు సభ్యులు పుప్పాల మురళి, సమెన కృష్ణ, తమాడ సింహచలం రాజారావు, లొట్టి అప్పలరాజు, వుల్ల తాతబాబు, తమాడ నర్సింహా, జోష్యులు గోవిందా శర్మ శేఖర్, అంద వరం శ్రీను, లొట్టి జగదీ తదితరులు నిర్వహించారు.

ఆక్రమణ చెర నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం పెద్దకొజ్జిరియా గ్రామం సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం ఇటీవల కొందరు ఆక్రమణదారులు కబ్జా చేసిన వ్యవహారాన్ని విశాలాంధ్ర దినపత్రికలో గురువారం ప్రభుత్వ స్థలం కబ్జాయత్నం శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెల్సిందే. ఇరువైపులా ఉన్న ప్రైవేటు భూముల నడుమ రెవెన్యూ నిర్లక్ష్యానికి గురైన 70 సెంట్లు భూమి కూడా కబ్జాకు గురి కావడంతోఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ రమేష్కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని గుర్తించి జెండాలు పాతి మార్కింగ్ వేయడం గమనార్హం. 18మీటర్ల వెడల్పు, 210 మీటర్ల పొడవు గల ప్రభుత్వ గోర్జి స్థలం ఎట్టకేలకు గుర్తించినందుకు ఈ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేశారు. దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రౌళో వద్ద విశాలాంధ్ర వివరణ కోరగా గుర్తించిన స్థలానికి అన్ని వైపులా పొడవైన సిమెంట్ స్తంభాలు శాశ్వతంగా నిలబెడతామని అన్నారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని 33/11కే.వీ. సరుబుజ్జిలి సబ్ స్టేషన్, 11 కే.వీ సరుబుజ్జిలి ఫీడర్ పరిధిలో, తేదీ 20.09.2025 అనగా శనివారం, చెట్ల కొమ్మలు తొలగించటకు మరియు విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సరుబుజ్జిలి, నందికొండ కాలనీ, ఎఫ్.సి.ఐ. గోడౌన్ నుంచి వెన్నెలవలస, నవోదయ స్కూల్ మరియు తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియపరిచారు. కావున వినోయోగదారులు సహకరించాలని మండల విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేయాలి

- యువగళంలో మాట్లాడిన నోరు మంత్రి పదవి రాగానే మూగబోయింది

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్కుమార్

విశాలాంధ్ర - టెక్కలి : జీవో నెంబర్ 77 వెంటనే రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కేజీ టు పీజీ ఉచిత విద్యా అని చెప్పి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించకుండా జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు మోసం చేశారని అన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో నేడు విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ యువగలం పాదయాత్రలో జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించే విధంగా చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు సంవత్సరం పైబడి అయినా సరే ఈనాటికి జీవో నెంబర్ 77 రద్దు చెయ్యలేదని మండిపడ్డారు. యువగలంలో మాట్లాడిన నోరు మంత్రి పదవి రాగానే మూగబోయింద అని ఏబీవీపీ మదన్ కుమార్ అన్నారు. మరి వెంటనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, రద్దు చెయ్యని యెడల ఏబీవీపీ తీవ్రస్థాయిలో ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు.

పలాస నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన మాజీ మంత్రి గౌతు శివాజి

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన రైల్వే ఫ్లైఓవర్ పనులు వేగంగా జరిగి సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా నిర్మాణాలు జరిపించాలని మాజీ మంత్రి గౌతు శివాజీ కోరారు. ఈ మేరకు గురువారం కేంద్ర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రపుకొత్తూరు నుండి అక్కుపల్లి మీదుగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి అనుసంధానం చేస్తూ నిర్మాణం జరిగిన రోడ్డు మధ్యలోనే ఆగిపోయిందన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో మధ్యలో ఉన్న గ్రామాల వద్ద గ్రావెల్ బయటపడి వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ నేపథ్యంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్డును పూర్తి చేయాలని, అంత వరకు పూర్తిగా పాడైన ప్రదేశంలో రోడ్డు మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును గౌతు శివాజీ కోరారు. కేంద్ర మంత్రి పై విషయాలపై సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత గుత్తేదారులకు ఫోన్ చేసి పనులు వేగవంతం చేసి రోడ్లను మరమ్మతులు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని శివాజీ తెలిపారు.

ఆమదాలవలస పురపాలక సంఘం
ఇ-ప్రొక్యూరుమెంటు టెండరు నోటీసు

రేఖా నెం.60/2025/E1, **తే.18.09.2025.ది**

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

15th FC	1	అంచనా కాంట్రాక్ట్ విలువ : 6,04,325/-
MPLADS	3	అంచనా కాంట్రాక్ట్ విలువ : 24,22,611-

1.	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ప్రారంభ తేది :	19.09.2025 ఉ.గం. 11.00 లకు
2.	బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేయుటకు ఆఖరు తేది :	04.10.2025 మ.గం. 1.00 లకు
3.	బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది :	04.10.2025 మ.గం. 3.00 లకు
4.	బిడ్ తెరచు తేది :	04.10.2025 సా.గం. 4.00 లకు

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి : 2
శుక్రవారం 19, సెప్టెంబర్, 2025

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కొత్తూరు : హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మరియు శ్రీ శ్రీనివాసా పామ్ ఆయిల్ మిల్ వారి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం, మెట్టూరు లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు అందులో హార్టికల్చర్ ఆఫీసర్ మంగమ్మ గ ఆయిల్ పామ్ సాగు కొరకు ఇచ్చే సబ్సిడీలు, పంటవలన ప్రయోజనాలు మరియు డ్రిప్ సబ్సిడీ గురించి వివరించారు. అదే విధముగా కంపెనీ మేనేజర్ జి.వీరబాబుగారు మాట్లాడుతూ మొక్కలను 100% సబ్సిడీ మీద సప్లై చేస్తున్నాము అని తెలియజేస్తూ కంపెనీ నుండి రైతులకు ఇచ్చే సర్వీస్ లను వివరించడమైంది, ఇందులో ఇంకా ఆర్ ఎస్ స్టాఫ్ దివాకర్ మరియు కంపనీ ఫీల్డ్ ఆఫీసర్ వి.తవితినాయుడు పాల్గొన్నారు.

దళితవాడల్లో ఆలయాలు కాదు..కార్పొరేట్ స్థాయి బడులు కట్టండి

- దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేయాలి
- అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్రంలోని దళితవాడలలో 1000 ఆలయాలను నిర్మించే బదులుగా వాటిలో కార్పొరేట్ స్థాయిలో బడులు నిర్మించాలని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను కోరారు. నాణ్యమైన విద్యను దళితులకి అందజేస్తే వారే అవకాశాలను అందిపుచ్చుకుని సమాజంలో గుర్తింపు పొందుతారని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న దళితవాడలలో 1000 ఆలయాలు నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నట్లుగా టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటించడంపై ఆయన స్పందించారు. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. దళిత గ్రామాలలో దేవాలయాలను ప్రత్యేకంగా నిర్మించే కంటే దళితులకి రాజ్యాధికారం అందిస్తే వారి వాడలను వారే అభివృద్ధి చేసుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయడం వల్ల దళితులకు రాజ్యాధికారం వచ్చే అవకాశాలు ఉండడంతో పాటు వారి వాడలను, గ్రామాలను వారే అభివృద్ధి చేసుకునే అవకాశం సొంతం చేసుకుంటారని తెలియజేసారు. గిరిజనగూడలను, తండాలను ప్రత్యేకంగా పంచాయతీలను చేసినట్లుగానే దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేయాలని విజ్ఞప్తి చేసారు. అలాగే ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ నిధులు దళిత వాడలలో ఖర్చు చేయడం ద్వారా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక గ్రామాలలో ఇప్పటికీ దళితుల పట్ల వివక్ష కొనసాగుతుందని, అగ్రవర్ణాలకి చెందిన వారు దళితులను అణిచివేసే చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో దళితవాడలలో ఆలయాలను నిర్మిస్తే గ్రామాలలో వైషమ్యాలు, వివక్షలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో జరిగే ఉత్సవాలకు దళితులను అగ్రవర్ణాల వారు దూరంగా పెడుతున్నారని, దళితవాడలలో ప్రత్యేకంగా ఆలయాలు నిర్మిస్తే విభజించు ,పాలించు విధానాలు అమలవుతాయని ఆవేదనను వ్యక్తం చేసారు. టిటిడి ఆధ్వర్యంలో ఎన్నో ఆధ్యాత్మిక, విద్యా, పర్యావరణ హిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే దళిత వాడలలో ఆలయాలకు బదులుగా కార్పొరేట్ స్థాయి బడులు నిర్మించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని తైక్వాండో శ్రీను విజ్ఞప్తి చేసారు.

నేడు నిరక్షరాస్యల శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - సోంపేట : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలో నిరక్షరాస్యులైన వారికి శుక్రవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలో వయోజన విద్య శాఖ ఆధ్వ ర్యంలో వెలుగు, ఎన్ఆర్ ఈజీఎస్ శాఖల ద్వారా గుర్తించిన 2100 మంది నిరక్షరాస్యుల్లో 210 మందికి శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తించిన 210 మంది హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన పైల రామారావు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం లింగాలవలస పంచాయతీ హరికృష్ణ పేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పైల రామారావు గురువారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విజ్ఞాన్ భవన్లో నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మామిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజలకు నిజమైన సేవలు అందించే పార్టీ కాంగ్రెస్ అని రామారావు కొనియాడారు. రామారావుని సీనియర్ కాంగ్రెస్ నేత మంత్రి నరసింహమూర్తి, మామిడి సత్యనారాయణ, లుకలాపు సింహాచలం, పలువురు సత్కరించారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా స్వస్థ నారీ శక్తి స్వసక్త పరివార్

విశాలాంధ్ర - హిరమండలం : మహిళలు ఇంటింటా ఆరోగ్యముగా ఉంటేనే దేశం బాగుంటుందని కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమంనకు శ్రీకారం చుట్టిందని హిరమండలం పీ హెచ్‌సి వైద్యాధికారులు డా.గౌతమి డా.రాధికలు తెలిపారు. గురువారం మండలంలోని అంబావిల్లి గ్రామంలో స్వస్థ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా మహిళలు, గర్భిణీ లకు కౌమార బాలికలకు ప్రజలు కు వైద్య పరీక్షలు బీపీ, మధుమేహ రక్త పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులను అందజేశారు. ఈసందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుంచి అక్టోబర్ 2వ తేది వరకు స్వస్థ నారీ స్వస్థక్ పరివార్ కార్యక్రమం 15 రోజులు పాటు అన్ని గ్రామాల్లో నిర్వహించబడునని ఈ సందర్భంగా తెలియజేశారు మహిళలకు బీపీ షుగర్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారించి అనారోగ్యసమస్యలు ను గుర్తించి వాటికి చికిత్స అందించడం జరుగుతుందని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ఆర్ ఆదిలక్ష్మి, ఆరోగ్య సహాయకులు వైశ్య రాజురాజు, బి.జ్యోతి, ఎంఎల్‌హెచ్ పీ.స్వర్ణలత ఆశ కార్యకర్తలు, 104 సిబ్బంది టి.శివ రామ్ రాజు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా ఇప్పించండి మహాప్రభో...!

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : ఖరీఫ్ వరి పంటకు సంబంధించి కంచిలి మండలంలో ఎక్కడా లేనంత దయనీయమైన పరిస్థితులు నెలకొన్నాయని రైతులు పరిస్థితి చూస్తే చాలా ఆవేదన కలుగుతుందని మీరైనా స్పందించి ప్రత్యేక శ్రద్ధతో కంచిలి మండలానికి అవసరమైన యూరియా ఎరువును వెంటనే సరఫరా చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కంచిలి జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఈ మేరకు గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలోను యూరియా కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. చాలా మంది రైతులకు కిలో యూరియా కూడా దొరికే పరిస్థితి లేదని వాపోయారు. 4, 5 ఎకరాలు గల రైతులకు ఒకటి రెండు బస్తాల యూరియా దొరకడం కష్టంగా మారిందని అన్నారు. అసలే వర్షాభావ పరిస్థితులతో ఆలస్యంగా నాట్లు వేశారని దీనికి మరింత సమస్యగా ఎరువులు లభించకపోవడంతో రైతులు వేదన వర్ణణాతీతంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణం స్పందించి రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం కొర్లాం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యఘ్నేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా కొర్లాం, జీడిపుట్టుగ, బేసిరామ చంద్రాపురం, సంధికొత్తూరు, పాలవలస, మామిడి పల్లి, రాజాం, సిరిమామిడి, ఎర్రముక్కాం, తురక శాసనాం, గొల్లూరు, బారువ, గొల్లగండి, సి.హెచ్. గొల్లగండి, కొత్తూరు, ఉప్పలాం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పథకాలపై అవగాహన.. మద్దతు పొందే మార్గం చూపించాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : యువతకు ప్రధాన మంత్రి రైతు నిధి, ఆయుష్మాన్ భారత్, నైపుణ్య భారతం వంటి ప్రధాన పథకాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమం ఉద్దేశమని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు సంచాలకుడు పి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ పథకాల ప్రయోజనాలు, అమలు విధానం, వాటి ద్వారా లభించే మద్దతు గురించి వివరించారు. మేరా యువ భారత్ ఉప సంచాలకుడు కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ ఆరోగ్య భారత్-ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి రుణ పథకం, డిజిటల్ భారత్ కార్యక్రమాలు, నైపుణ్య భారతం, స్వచ్ఛ భారత్, ప్రతి ఇంటికీ నీరు పథకం, విశ్వకర్మ యోజన, స్టాండ్ అప్ ఇండియా, ఉజ్వల యోజన, బిడ్డను చదివించు-బిడ్డను కాపాడు వంటి పథకాలపై యువజన సంఘాలు, మహిళా సంఘాలకు వివరించారు. జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి జి.ఎం.శ్రీధర్ మాట్లాడుతూ చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలు, సబ్సిడీలు, రుణ సౌకర్యాలను వివరించారు. నాబార్డ్ సహాయ ప్రధాన అధికారి కె.రమేష్‌క్రిష్ణ మాట్లాడుతూ రైతులు, గ్రామీణ వ్యాపారులు, స్వయం సహాయక బృందాలకు ఇచ్చే ఆర్థిక సహాయం, సాగు, చిన్న పరిశ్రమలు, హస్తకళలకు ఇచ్చే మద్దతు గురించి వివరించారు. లీడ్ బ్యాంకు అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకుల కార్యకలాపాలను సమన్వయం చేసి, ప్రతి ఒక్కరికీ ఆర్థిక సదుపాయాలు చేరేలా లీడ్ బ్యాంకు పథకం సహకరిస్తుందని అన్నారు. రాష్ట్ర సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు సంచాలకుడు ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు చుక్కల పద్ధతి, పిచికారీ పద్ధతులు ఉపయోగించి నీటిని ఆదా చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సెట్‌శ్రీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి వి.వి.అప్పలనాయుడు, జిల్లా పర్యాటక అధికారి ఎస్.నారాయణరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, స్వీప్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు కొమ్ము రమణమూర్తి, స్పందన సంస్థ అధ్యక్షుడు పొన్నాడ కృష్ణారావు, యువజన సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మేర యువ భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

విశాలాంధ్ర - పలాస : పలాస ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు గంట పాటు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. నాయుడు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసీకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఫోన్ ద్వారా పిర్యాదు చేయవచ్చని అన్నారు. బస్సులు రాకపోకలు, నిలుపుదల, సమయాల మార్పులు చేర్పులు తదితర అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వవచ్చని అన్నారు. ప్రజలు, ప్రయాణికుల ఇచ్చిన పిర్యాదులు, సలహాలు పరిగణనలోకి తీసుకుని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఫోన్ నెంబర్ 9959225610 కు సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిశుభ్రతతోనే విద్యాభివృద్ధి : డైట్ అధ్యాపకురాలు ఇందువదన

విశాలాంధ్ర - మందస : పాఠశాల పరిసరాల పరిశుభ్రత తోనే విద్యాభివృద్ధికి దోహదపడుతుందని వమరవెల్లి డైట్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకురాలు జి.ఇందువదన అన్నారు. గురువారం మందస మండలంలోని మకరజోల, సొండిపూడి ప్రాథమిక పాఠశాలలు మరియు కొత్తపల్లి ఉన్నత పాఠశాలల పనితీరును పరిశీలించారు.పాఠశాలకి సంబంధించి పరిసరాల పరిశుభ్రత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు, టీచర్ హ్యాండ్ బుక్స్, విద్యార్థుల సామర్థ్యాలు, అసెస్మెంట్ పుస్తకాలు, ప్రాజెక్టలు,మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తూ ఉండటంతో, ఆ సమావేశాలో పాల్గొని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటుగా కొత్తపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాలరావు మరియు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

కొత్తమ్మతల్లి ట్రస్ట్ బోర్డు నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గం గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఛైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులుగా ఎస్. గణపతిరావు, బి. ప్రసాద్‌రావు, డి. నాగరాజు, కే అప్పలరాజు ఎం వెంకటరావు పి ఇందువలన యశోద షేక్ శోభారాణి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చనాయుడు నాయుడుకు, విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

సుర్జిని గ్రామంలో గ్రానైట్ క్వారీ ఏర్పాటు చేయొద్దు.. గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మా సుర్జిని గ్రామంలో గ్రానైట్ క్వారీ ఏర్పాటు చేయొద్దని గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూనే అనంతరం మెళియాపుట్టి తహసిల్దార్ వారికి గ్రామస్తులంతా సంఘటితంగా వచ్చి తమ ఎదుర్కొంటున్న, భవిష్యత్తులో ఎదుర్కోబోయే సమస్యలను విన్నవించుకుంటూనే వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో గ్రానైట్ క్వారీ ఏర్పాటు చేసినట్లయితే క్వారీకి ఆనుకుని ఉన్న తమ పంట పొలాలు నాశనమైపోతాయని, త్రాగునీరు కాలుషితమై ఇబ్బందులు పడవలసి వస్తుందని, బాణాపురం పంచాయతీ పరిధిలో గల సూర్జిని గ్రామస్తులు గ్రామంలో క్వారీ ఏర్పాటు చేయనున్న స్థలం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం గురువారం మధ్యాహ్నం తహసిల్దార్ పాపారావుకు కలిసి అక్కడ క్వారీ ఏర్పాట్లు చేసినట్లయితే భవిష్యత్తు కాలంలో తమ ఎదుర్కోబోయే సమస్యలను ఆయనకి తెలియజేశారు. గ్రానైట్ క్వారీ ఏర్పాటు వలన ప్రశాంతంగా ఉన్న సుర్జిని గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులంతా అక్కడ క్వారీ నిర్వహణకు అధికారులు ఎటువంటి అనుమతులు ఇవ్వద్దని విన్నవిస్తూనే వినతిపత్రాన్ని అందించారు.

జార్ఖండ్ రాష్టానికి చెందిన పోర్ట్ కార్మికుడు అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టులో పనిచేస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పోర్ట్ కార్మికుడు పక్లూ పింగ్వా (36) గురువారం ఉదయం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జార?ండ్ రాష్టానికి చెందిన పింగ్వా రెండు వారాల కిందట మూలపేట పోర్ట్ లో లేబర్ వర్క్ పని కోసం వచ్చారు. గత మూడు రోజులుగా అనారోగ్య బాధ పడు తున్నారు. గురువారం మధ్యాహ్నం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలి పారు. దీని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేవదుతున్నట్టు నౌపడ ఎస్సై నారాయణస్వామి తెలిపారు.

అధ్వాన్నంగా తహశీల్దార్ కార్యాలయ మార్గం

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ మార్గం అధ్వాన్నంగా మారింది. మెయిన్‌రోడ్డు నుంచి వంద మీటర్లు కూడా ఉండని ఈ రహదారి చిన్నపాటి వర్షానికి బురదగుమ్మిలా మారుతోంది. ఇదే కార్యాలయ ఆవరణలో ఒకవైపు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మరోవైపు సబ్‌ట్రెజరీ కార్యాలయం ఉండడంతో నిత్యం వందలాది మంది ఈ కార్యాలయాలకు వస్తూ పోతున్నారు. రహదారి బాగులేనందు వల్ల ఈ కార్యాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రెజరీ కార్యాలయానికి సంబంధిత అధికారులు చిప్స్ పౌడర్ వేసి వారి కార్యాలయ ఆవరణలో కొంతమేరకు ఇబ్బందిని నివారించినప్పటికీ మిగతా రెండు కార్యాలయాల అధికారులు మాత్రం అటువంటి చర్యల జోలికి వెళ్లకపోవడం గమనార్హం.దీంతో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న రీతిలో ఈ రెండు కార్యాలయాలు పరిస్థితి దయనీయంగా మారింది. ఇన్ని కార్యాలయాలు ఉన్నప్పటికీ ఈ ప్రాంగణాన్ని రహదారులతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కూడా దృష్టి సారించకపోవడం గమనార్హం. ప్రభుత్వానికి అధిక ఆదాయం ఈ మూడు కార్యాలయాల వలన సమకూరుతున్నప్పటికీ వాటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

నేటి నుండి ఉల్లాస్ వాలంటరీలకు శిక్షణ

విశాలాంధ్ర - జలుమూరు : మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఉల్లాస వాలంటరీలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని మండల అభివృద్ధి అధికారినిజె చిన్నముదు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ పాల్గొవాలని ఎంపీడీవో కోరారు. చేపడుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె వరువురుని సూచించారు.

ప్రకాష్ బాబుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - కవిటి : ఉద్దానం ముద్దుబిడ్డ ప్రజలు మెచ్చే నాయకుడు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ తండ్రి అయిని బెందాళం ప్రకాష్ వర్ధంతి సందర్భంగా ప్రగడపుట్టుగలోని ఆయన ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంతి హెచ్‌ఎంలు పిరియా కృష్ణారావు, పండి బలరామమూర్తి మాస్టర్లు ఆయన గ్రామానికి, నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మిన్నారావు, ప్రసాద్, శంకరరావు, రమేష్, రామకృష్ణ, శివాజీ, మన్మధరావు, బాజ్జీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, సునీల్ మైత్రా వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక కామేశ్వరి కాంప్లెక్స్ ఆవరణలో గురువారం మాజీ పార్లమెంట్ సభ్యులు, సునీల్ మైత్రా 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్.ఐ.సి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్, మల్లా నేతాజీ, సీనియర్ ఉద్యోగి, యర్ల వెంకటరమణ సునీల్ మైత్రా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, బ్రాంచ్ అధ్యక్షులు, ఆర్.సురేష్‌బాబు మాట్లాడుతూ 1927వ సంవత్సరంలో జన్మించిన సునీల్ మైత్రా చిన్న వయస్సులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమకారుడైన సునీల్ మైత్రా ఎల్.ఐ.సి ఉద్యోగంలో చేరి, ప్రైవేటు యాజమాన్యాల దుర్మార్గాలను, నియంతృత్వ పోకడలను సహించలేక దేశవ్యాప్తంగా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగులను సమీకరించి, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు చేసి, జీవిత భీమా రంగ జాతీయకరణ కోసం ఉద్యమించారని తెలిపారు. అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి సిపిఎం అభ్యర్థిగా లోక్‌సభ సభ్యునిగా ఎన్నికై. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రజా పద్దులను సమీక్షించేవారన్నారు. నాటి ప్రధాని, ఇందిరాగాంధీ ఎల్ఐసిని 5కార్పొరేషన్లుగా ముక్కలు చేయాలన్నప్పుడు, ఎల్ఐసి నిధులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించటం సాధ్యం కాక వేర్పాటువాద ఉద్యమాలకు ఊతం ఇచ్చినట్లవుతుందని వివరించి, ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సంస్థ ప్రతి నిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కవిటి : గ్రామాలలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు గురువారం కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామం లో ఆయన ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. గ్రామదేవత ఆసిరిపోలమ్మ తల్లికి దసరా ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం గ్రామ శివార్లలో ఉన్న అమ్మవారి ఆలయం నుండి గ్రామానికి తెస్తున్న సందర్భంగా రహదారికి ఇరువైపులా ఉన్న చెత్త చేదరాన్ని, పిచ్చి మొక్కలను ప్రోక్లైనర్ సహాయంతో తొలగించి రహదారిని శుభ్రం చేశారు.

పాతపెన్షన్ విధానం అమలు చేయాలి

విశాలాంధ్ర - పలాస : విద్యుత్ ఉద్యోగులకు పాతపెన్షన్ విదానం అమలు చేయాలని జి.పి.ఎఫ్, సి.పి.ఎఫ్ సాధన సమితి ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం విద్యుత్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. 1999 నుంచి 2004లో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు అందరికి జిపిఎఫ్, ఇపిఎఫ్తో పాటు పాతపెన్షన్ విదానం అన్ని శాఖల ఉద్యోగులకు అమలు చేస్తున్న ప్పటికీ విద్యుత్ శాఖ ఉద్యోగులకు విస్మరించి ఈ విదానం నుంచి దూరం చేయడం సరికాదని, అందరి ఉద్యోగులు మాదిరిగా ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు కూడా పాతపెన్షన్ విదానం అమలు చేస్తు, జిపిఎఫ్, ఇపిఎఫ్ అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఎఓ ఎన్.అప్పికొండ, సీనియర్ అసిస్టెంట్లు శేఖర్, వి.ధనరాజు, సిహెచ్.శ్రీధర్, కె.తేజేశ్వరరావు, ఎన్.భాస్కరరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డీపీఓ భారతి సౌజన్య

విశాలాంధ్ర - టెక్కలి : గత కొన్ని రోజులుగా మేజర్ పంచాయతీలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను గురువారం జిల్లా పంచాయతీ అధికారిని కె భారతీయ సౌజన్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఆది ఆంధ్ర వీధి, భైరవీధి, తదితర ప్రాంతాలలో పర్యటించిన ఆమె పారిశుద్ధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రతిరోజు చెత్త సేకరించే వాహనాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలువలలో ఇంత చెత్త ఎలా ఉందని ప్రశ్నించారు. దానికి సమాధానంగా ప్రజలు మాట్లాడుతూ రెండు మూడు రోజులకు ఒకసారి చెత్త సేకరించే వాహనం రావడంతో ఆ చెత్తను కాలువలలో వేస్తున్నారని తెలిపారు. కాలువలు చిన్నవిగా ఉన్నాయని విస్తీరణ చేయించాలని స్థానిక ప్రజలు డిపిఓ ని కోరారు. అనంతరం వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఆమెతోపాటు డిఎల్పిఓ ఐవి. రమణ, డిప్యూటీ ఎంపీడీవో కే. సింహాద్రి, ఈవో శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బొరివంక సబ్బేస్టేషన్ పరిధిలో 11 కేవీ, ఆర్డీఎస్ఎస్ పనులు నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలో గల బొరివంక, బొగిడియాపుట్టుగ, మునిపుట్టుగ, దూగానపుట్టుగ, తుంగానపుట్టుగ, కొర్రాయిపుట్టుగ, మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, వరక గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయింత్రం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తు శాఖ ఈఈ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనతో తెలిపారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం

వైపాకా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలిచే పత్రికా స్వేచ్ఛ ను కూటమి ప్రభుత్వ హరిస్తుందని వైసిపి జిలా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురించే (సాక్షి) పత్రికలపైన యాజమాన్యం పైన, జర్నలిస్టులను వేధింపులకు గురి చేయ డం పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ప్రజాస్వా మ్యానికి వ్యతిరేకముగా కూటమి అరాచకాలు ప్రశ్నించే గొంతును అణచివేయడం మానుకోవాలని హితవు పలికారు. వాక్ స్వాతంత్ర్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా దాడులు చేయడం అక్రమ కేసులు బనా యించడం దుర్మార్గమన్నారు. ప్రశ్నించే గొంతును అణచివేసే ప్రభుత్వాలు ఎంతకాలం మనుగడ సాగించలేవన్నారు. చంద్ర బాబు పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష గా మారిందన్నారు. ప్రతీ ఒక్కపేద విద్యార్థులకు వైద్య విద్య ను చేరువ చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తే వాటిని ప్రవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్ని స్తోందన్నారు. సుదీర్ఘ అనుభవం ఉందని ప్రగల్భాలు పలుకు తున్న చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కళాశాలను అయినా ప్రభుత్వపరంగా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడితే ఊరుకునేది లేదన్నారు.

క్రమశిక్షణ విద్యార్థులకు రాజమార్గం : సీనియర్ కళాకారుడు లోకనాథం

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థి దశ నుండి విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు రాజా మార్గం అవుతుందని సీనియర్ కళాకారుడు బాలక లోకనాథం తన ఏకపాత్రాభినయంతో విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ మేరకు గురువారం కవిటి మండలం పీకే పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులకు క్రమశిక్షణ, నడవడిక, శ్రద్ధ శక్తులు, పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రత, పొదుపు, చెట్ల పెంపకం, సెల్ఫోన్ ప్రభావం, బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలు అనర్ధాలు తదితర అంశాలపై ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. అనంతరం బాలక లాకనాథంకు వాయిద్య సహకారం అందజేసిన బి రాజేష్ లకు హెచ్ఎం పి పాపారావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

మండల కేంద్రం సారవకోటలో దేవీ నవరాత్రి ఉత్సవాల కోసం నేడు ముహూర్తపు రాట

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారి ప్రక్కన ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల కోసం గురువారం ముహూర్తపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మావుడూరి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆటో యూనియన్ సభ్యులు ముహూర్త రాటను వేశారు. పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా దేవి ఉత్సవాలను ఈ ఏడాది ప్రారంభించారు. దీనితో సారవకోట కేంద్రంలో రెండుమండపాలు ఏర్పాటు జరుగుతున్నాయి.

జల జీవన్ మిషన్‌ను వైసీపీ సర్కారు నిర్లక్ష్యం చేసింది

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జల జీవన్ మిషన్ ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తూ వెళ్తున్నాయని, గత వైసిపి సర్కారు రాష్ట్రంలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. జల జీవన్ మిషన్ శక్తి సామర్థ్యాలు తెలియక వైసిపి దానిని పట్టించుకోలేదని, రివ్యూ కార్యక్రమాల్లో ఆ నిజాలు తెలుస్తూ ఉన్నాయని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎంపీ లాడ్స్, నేషనల్ హైవేస్, జల జీవన్ మిషన్ పథకాలపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి క్షేత్ర స్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు. సమీక్షలో కీలక అంశాలను మీడియాకు వివరించారు. పార్లమెంట్ సభ్యుని లోకల్ ఏరియా డెవలప్మెంట్ నిధులకు ఒక ప్రత్యేకత తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ది అని గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు. జిల్లా నలుమూలలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా ఆయన చేరువ అయ్యారని స్పష్టం చేశారు. ఈ పదేళ్లలో అదే స్ఫూర్తితో అనేక కార్యక్రమాలను నిర్వహించామని, ప్రభుత్వం నిర్వహించలేని వాటిని ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా సాధ్యం చేసుకుంటున్నామని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బస్ కాంప్లెక్స్, ఎలక్ట్రికల్ లైన్లు, సోలార్ లైన్లు ఇతర ప్రాజెక్టులను స్థానిక ఎమ్మెల్యేల డైరెక్షన్ లో ఎంపీ లాడ్స్ ద్వారా చేసుకుంటూ వచ్చామని తెలిపారు. ఏ సంవత్సరం ప్రారంభించిన కార్యక్రమం అదే సంవత్సరం ముగించాలి అనే విధానంలో ఎంపీ లాడ్స్ నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారుల వృద్ధి కి కూడా అప్పట్లో తన తండ్రి దివంగత ఎర్రన్నాయుడు గోల్డెన్ ప్రాజెక్ట్ గా రెండు లైన్ల రహదారి నాలుగు లైన్ల కు మార్చారన్నారు. తాను ఆరు లైన్ల రహదారి సాధన కోసం ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర మంత్రిత్వ శాఖకు పరిస్థితులు వివరించామని అన్నారు. నరసన్నపేట నుండి పాతపట్నం వరకు జాతీయ రహదారిగా వృద్ధి చెయ్యడం కొద్దిగా ట్రాఫిక్ కూడా తగ్గింది అన్న రామ్మోహన్ నాయుడు కోస్టల్ కారిడార్ ద్వారా తీరానికి ఆనుకొని మరో ఆరు లైన్ల జాతీయ రహదారి వస్తోందని స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి గడ్కరీ స్పష్టమైన కార్యాచరణ తో ఉన్నారన్నారు. లాజిస్టిక్ కనెక్టివిటీ వల్ల ఎకనామిక్ గ్రోత్ ఉంటుంది అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. కోస్టల్ కారిడార్ కోసం ఇప్పటికే డీ పీ ఆర్ కోసం విశాఖ పట్నంలో కార్యాలయం కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. భోగాపురం వచ్చే సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేస్తామని, దానికి అనుసంధానం అయ్యే జాతీయ రహదారులపై కూడా తాజాగా సమీక్ష నిర్వహించామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలో 180 కిలోమీటర్లకు పైగా ఉన్న జాతీయ రహదారి లో అనేక బ్లాక్ స్పాట్ లను గుర్తించామని, వీటి దగ్గర అనేక ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని, వాటిని తగ్గించడానికి స్పష్టమైన ప్లానింగ్ తో వెళ్ళాలని అధికారులను సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే చోట.. లైటింగ్ ను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. బ్యూటిఫికేషన్ కి సైతం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. మూలపేట పోర్ట్ ప్రారంభం తర్వాత హైవే పై మరింత ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా జాతీయ రహదారి విస్తరణ కూడా త్వరలో జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ డీఎస్పీ బదిలీ..!

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ డిఎస్పీ వి వెంకట అప్పారావు ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఈయన గత ఏడాది నవంబర్ లో డిఎస్పీ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. తక్కువ సమయంలో బదిలీ కావడంతో పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. పోలిస్ జిల్లా కార్యాలయంలో రిపోర్టింగ్ చేయాలని గురువారం ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు వచ్చినట్లు పోలిస్ వర్గాలు తెలిపాయి. కాగా డి.ఎస్.పి వెంకట అప్పారావు కాశీబుగ్గ డిఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతి భద్రతలు కాపాడడంలో తనదైన శైలిలో వ్యవహరించేవారు. గతంలో పనిచేసిన ఏ డి ఎస్ పి కూడా ఇంత తక్కువ కాలంలో బదిలి కాలేదు. ఏ సమస్య తన దృష్టికి వచ్చిన దానిని నిశితంగా పరిశీలించి చాకచక్యంగా పరిష్కరించేవారు. ఇలాంటి తరుణంలో డీఎస్పీ బదిలీ కావడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశం అవుతుంది.

డీఈఓను కలిసిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : కుప్పిలి ఎస్ఎస్సీ ఘటనలో చార్జెస్ పెండింగ్ ఉన్న ఏడుగురు ఉపాధ్యాయులపై చార్జెస్ ఎత్తివేయాలని, అంతరజిల్లా బదిలీల కోసం జిల్లాకు స్పౌజ్ కేటగిరీ, మ్యూచువల్ కేటగిరిలో కలిపి మొత్తం వచ్చిన అప్లికేషన్లు ఎన్ని, బదిలీకు అవకాశం ఉన్న ఖాళీలు ఎన్ని? వాటి గురించి తెలియజేయాల్సిందిగా డిఈఓ కు ఎస్టీయూ నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. అ గార మండలంలో గార క్లస్టర్ పాఠశాల నందు ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు క్లస్టర్ పోస్ట్ ను సంబంధిత క్లస్టర్ పరిధిలో ఉపయోగించకుండా ఖాళీగా క్లస్టర్లో ఉంచుతున్నారని, అవసరమైన పాఠశాలలో డెప్యూటేషన్ వేయాలని కోరారు. డీఈఓ కలిసిన వారిలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణ మూర్తి, జి.రమణ, జిల్లా కార్యదర్శి కూన శ్రీనివాసరావులు ఉన్నారు.

ఒకే రోజు 5000 బస్తాల యూరియా పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలో గురువారం ఒక్క రోజు మండలంలో కల 13 రైతుసేవా కేంద్రాల్లో 5000 పైచిలుకు బస్తాల యూరియా ను రైతులకు విజయవంతంగా పంపిణీ చేశామని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. రానున్న రోజుల్లో మిగతా రైతుసేవా కేంద్రాల్లో కూడా పూర్తిస్థాయిలో యూరియా సమకూర్చనున్నామని అన్నారు. సంతబొమ్మాళి మండలంలో అవసరమైన మేరకు సత్వరం రైతులకు యూరియా అందేలా పెద్దమొత్తంలో కేటాయించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కు రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేసారని ఆయన తెలిపారు.

ఘనంగా ముగిసిన జె.సి.ఐ వీక్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : గత వారం రోజులుగా స్థానిక జె.సి.ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను గురువారం ఘనంగా ముగించారు. ఇందులో భాగంగా కృతజ్ఞతా దినోత్సవాన్ని జె.సి.ఐ అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సాహించిన తల్లిదండ్రులు, జె.సి.ఐ సభ్యులతో పాటు ప్రేరణనిచ్చిన వ్యక్తులకు కృతజ్ఞతా పత్రాలు అందజేశారు. పేదరికంతో బాధపడుతు చదువులో ప్రతిభ కనబరుస్తున్న 8వ తరగతి విద్యార్థిని సోనియాను ఎంపిక చేసి, ఆమె విద్య కొనసాగింపుకు ప్రోత్సాహకంగా 23వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు స్కూల్ బ్యాగ్ అందజేశారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా సభ్యులు కేక్ కట్ చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ వీక్ చైర్మన్ వెచ్చా వాసవి, జోన్ ఆఫీసర్లు టి. షణ్ముఖ్, ఎం. స్వరూప్, పవన్, డా॥ మట్టా శ్రీనివాస్, సంతోష్ సాహు, శిరీష, శ్రావ్య, రేణుకా, ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

నౌపడ లో విద్యార్థులకు 'బిగ్ హెల్ప్' సాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండలంలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ప్రతి నెల ఇచ్చే పంపిణీ కార్యక్రమంలో భాగంగా 15 మంది అనాధ, ప్రతిభా, నిరుపేద విద్యార్థులకు గురువారం సాయం అందించింది. వాటర్ బాటిల్, జామెట్రీ బాక్స్ రంగు పెన్సిల్లు స్కెచ్ పెన్స్, సాధారణ పెన్నులు, తెల్ల కాగితాలు సుమారు 350రూపాయలు విలువ చేసే సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు ఎం.భాను ప్రకాష్ బిగ్ హెల్ప్ నౌపడ ప్రాజెక్టు డైరెక్టర్, జోనల్ డైరెక్టర్ యల్ జయకృష్ణారెడ్డి, చైర్మన్ సివి రాజా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అంతేకాక ఈ సంవత్సరం నుండి గోల్డెన్ స్టార్ విన్నర్ అవార్డుల కార్యక్రమం లో భాగంగా ఫార్మాటివ్ 1 లో ప్రతిభ చూపిన విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో మొదటి పది స్థానాలకు గాను ప్రతి తరగతికి 10చొప్పున 50 మంది విద్యార్థులకు 6000 రూపాయలు విలువ గల బహుమతులతో పాటు, విన్నింగ్ బ్యాడ్జి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ప్రోత్సాహంగా ఉంటుందని విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతుందని మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు విద్యార్థులు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందమూ తదితరులు పాల్గొన్నారు. బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండర్ చైర్మన్ శ్రీ చాంద్ భాషా కి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీదేవి శరన్నవరాత్రులకు సిద్ధమవుతున్న మంటపం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ ఎదురుగా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు మంటపం సిద్ధమవుతోంది. జై దుర్గా భవాని టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు నిర్వహించేందుకు టాక్సీ యూనియన్ ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 22వ తేదీ నుండి వచ్చే నెల అక్టోబర్, 2వ తేదీ వరకూ అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పూజలు సత్యవరాగ్రహారం పురోహితులు, మావుడూరు జగదీష్‌బాబు సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ అమ్మవారికి గాజులు, కుంకుమ సమర్పించినచో అమ్మవారి ప్రసాదముగా దర్శనానికి వచ్చిన సువాసినులకు అందిస్తామని తెలిపారు. అలాగే చీరలు సమర్పించినచో దసరా రోజున డ్రా పద్ధతిన వచ్చిన సువాసినులకు మీ పేరున అందిస్తామని, శ్రీ దేవి మూలవిరాట్ విగ్రహం దాతలు, డి.స్వర్ణకుమార్-హిమబిందు దంపతులు, కె.తేజ గణేష్‌కుమార్-జాహ్నవి దంపతులు అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో జై దుర్గా భవాని టాక్సీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - ఆమదాలవలస : పేదరికం విద్యార్థులలో అసమానతలు సృష్టించకూడదని రోటరీ ఆధ్వర్యంలో ఆముదాల వలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు రోటరీ అధ్యక్ష కార్యదర్శులు వీటి చౌదరి, జెకె వెంకట్ బాబు అన్నారు. గురువారం ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆమదాలవలస టౌన్ ఆధ్వర్యంలో 20 మంది పేద విద్యార్థులు కు కాలేజీ యూనిఫాం ఉచితంగా అందించి మాట్లాడారు. విద్యార్థుల డ్రెస్ కోడ్ ఆర్థిక అసమానతలను తొల గించవచ్చని అందులో భాగంగానే రోటరీ సేవ కార్యక్రమాలకు చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రొటేరియన్ శ్యామ్ సుందర్, పూర్వ అధ్యక్షులు రొటేరియన్ కె.సంజీవరావు, రొటేరియన్ జె.రవిబాబు, రొటేరియన్ ఎస్.రవికుమార్, రొటేరియన్ బిఎ స్వామిలు విద్యార్థులలోని అసమానతలు తొలగిపోవాలని సందేశాన్ని అందించారు. పేదరికం వల్ల కళాశాలలో ఇతర విద్యార్థులతొ భేదాభిప్రా యాలు ఉండకూడదని, భవిష్యత్ లో బాగా చదువుకొని, అందరూ కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా అందించడంలో ఎందుకు అలసత్వం చేస్తున్నారు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : యూరియా అందించే విషయంలో మా గ్రామానికి వచ్చేటప్పటికి తాము వివిధ రకాల ఆంక్షలు ఎదుర్కొంటున్నామని, మా రైతులకు యూరియా అందించడంలో ఎందుకు అలసత్వం చేస్తున్నారని శేఖరపురం రైతులు, గ్రామస్తులంతా ముక్తకంఠంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ గ్రామానికి షెడ్యూల్ ప్రకారం యూరియా అప్పుడు ఇస్తాం, ఇప్పుడు ఇస్తామని చెప్పి రోజుల గడుస్తున్నా గాని యూరియా అందించలేదని మెలియాపుట్టి మండలం, శేఖరాపురం గ్రామానికి చెందిన రైతులు అంత కలిసి గురువారం తాహాసిల్దార్ పాపారావును కలసి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. వారు మాట్లాడుతూ జాడుపల్లి రెవెన్యూ పరిధిలోనున్న తమ శేఖరపురం గ్రామానికి సంబంధించి ఎరువులు ఇటీవల ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని, న్యాయంగా పొలాలు ఉన్న మా రైతులకు ఎందుకు యూరియా పంపిణీ చేయడం లేదని ఇప్పుడే పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని శేఖరాపురం రైతులు పట్టు పట్టడంతో తహసిల్దార్ రైతుల వివరాలు నోట్ చేసుకొని పట్టుపురం లోనున్న 50 బస్తాల యూరియాను పోలీసు సహకారంతో రైతులకు యూరియా అందించే చర్యలు చేపట్టారు.

ఘనంగా స్పేస్ రివల్యూషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్పేస్ రివల్యూషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతరిక్షంలో భారతదేశంతో పాటు పలు దేశాలు తమ టెక్నాలజిని ఉపయోగించి, పరిశోధనలు చేస్తున్నాయని తెలిపారు. భూమి మీద నివసించే మానవుడు అంతరిక్షంలోని చంద్రుడు, అంగారకుడు తదితర గ్రహాలపై నివసించేందుకు అక్కడి వాతావరణం గూర్చి పరిశోధనలు చేస్తున్నారని అన్నారు. అంతేకాక అంతరిక్షంలో జరిగే అధ్భుతాలను తెలుసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో కళాశాలకు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్లాస్టిక్ వినియోగం మానవాళికి జంతువులకు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తుందని, వినియోగదారులతో పాటు వ్యాపారులు తగిన చొరవ చూపి జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ పై కార్యాలయంలో గురువారం స్థానిక హోటళ్ళ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేదం ఆవశ్యమని దాన్ని వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అక్టోబర్ 2 నుండి పూర్తిస్థాయిలో పగడ్బందీగా నిషేదాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. తమకి ప్రత్యామ్నాయలు కల్పిస్తే నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు. స్పందించిన కమీషనర్ ప్రభుత్వ సూచనలతో మెప్మా ఆధ్వర్యంలో త్వరలోనే తక్కువ ధరకు ప్రత్యామ్నాయ వస్తువులు అందుబాటులోకి తెస్తామని అన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, పర్యావరణ కార్యదర్శులు, స్థానిక హోటల్ యజమానుల సంఘం ప్రతినిధులు ఉప్పాడ తులసయ్య, ముప్పన గవరయ్య, గుడియా హేమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిత్రాడ శేఖర్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి దేవు రాము తెలిపారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దుకుమార్‌తో కలిసి వీరిద్దరూ గురువారం శ్రీకాకుళంలోని ఎంపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును కలిశారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సూచనలతో ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన ఎస్టిమేషన్ల మేరకు ఆలయ ఆవరణలో రేకుల షెడ్ నిర్మాణానికి ఈ నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్ల ఏర్పా టు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగ వలస, అక్కులపేట, రామ చంద్రపురం, పొన్నాం పేట చిట్టి వలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంత రాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

122 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలతో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పి. దేవేంద్ర ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ పర్యవేక్షణలో ఆరోగ్య శిబిరంలో 122 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఔషదాలు అందించారు. ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డి.సి.హెచ్ డాక్టర్ కల్యాణ బాబు పలువురితో ఆరోగ్యంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యులు అనూష, చిన్నపిల్లల వైద్యురాలు శిల్ప, డాక్టర్ గౌతమి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ నిర్మల అలెగ్జాండర్, ఆర్తో డాక్టర్ ఎన్ శ్రీకాంత్, డాక్టర్ రమేష్ నాయుడు తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని కూటమి నాయకులు పత్రి తవిటయ్య, ఎన్. జాని, కాళ్ళ జయదేవ్, బత్తిన క్రిష్ణయ్య, బుద్దాల నిర్మల, దాసరి రాజు,రాహుల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.